| యోహాను వ్రాసిన మొదటి పత్రిక 5వ అధ్యాయము | | I John 5 |
|---|---|---|
| యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతివాడునుఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును | | Whosoever believeth that Jesus is the Christ is born of God: and every one that loveth him that begat loveth him also that is begotten of him. |
| మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దానివలననే యెరుగుదుము. | 2 | By this we know that we love the children of God, when we love God, and keep his commandments. |
| మన మాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు. | 3 | For this is the love of God, that we keep his commandments: and his commandments are not **grievous**. **Matt 11:30** |
| దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. | 4 | For whatsoever is born of God overcometh the world: and this is the victory that overcometh the world, even our faith. |
| యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును జయించువాడు మరి ఎవడు? | 5 | Who is he that overcometh the world, but he that believeth that Jesus is the **Son of God**? |
| నీళ్ల ద్వారాను రక్తము ద్వారాను వచ్చినవాడు ఈయనే, అనగా యేసుక్రీస్తే. ఈయన నీళ్లతో మాత్రమే గాక నీళ్లతోను రక్తముతోను వచ్చెను. ఆత్మ సత్యము గనుక సాక్ష్యమిచ్చువాడు ఆత్మయే. | 6 | This is he that came by water and blood, even Jesus Christ; not by water only, but by water and blood. And it is the Spirit that beareth witness, because the Spirit is truth. |
| సాక్ష్యమిచ్చువారు ముగ్గురు, అనగా ఆత్మయు, నీళ్లును, రక్తమును. | 7 | For there are three that bear record in heaven, the Father, the Word, and the Holy Ghost: and these three are one. |
| ఈ ముగ్గురు ఏకీభవించి యున్నారు. | 8 | And there are three that bear witness in earth, the Spirit, and the water, and the blood: and these three agree in one. |
| మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరించుచున్నాము గదా! దేవుని సాక్ష్యము మరి బలమైనది. దేవుని సాక్ష్యము ఆయన తన కుమారుని గూర్చి ఇచ్చినదే. | 9 | If we receive the witness of men, the witness of God is greater: for this is the witness of God which he hath testified of his Son. |
| దేవుని కుమారుని యందు విశ్వాసముంచువాడు తనలోనే ఈ సాక్ష్యము కలిగియున్నాడు దేవుని నమ్మనివాడు ఆయన తన కుమారుని గూర్చి ఇచ్చినసాక్ష్యమును నమ్మలేదు గనుక అతడు దేవుని అబద్ధికునిగా చేసినవాడే. | 10 | He that believeth on the Son of God hath the witness in himself: he that believeth not God hath made him a liar; because he believeth not the record that God gave of his Son. |
| ఆ సాక్ష్యమేమనగా, దేవుడు మనకు నిత్యజీవమునుదయచేసెను ఈ జీవము ఆయన కుమారునియందున్నది.దేవుని కుమారుని అంగీకరించు వాడు జీవము గలవాడు, | 11 | And this is the record, that God hath given to us eternal life, and this life is in his Son. |
| దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే. | 12 | He that hath the Son hath life; and he that hath not the Son of God hath not life. |
| దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను. | 13 | These things have I written unto you that believe on the name of the Son of God; that ye may know that ye have eternal life, and that ye may believe on the name of the Son of God. |
| ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తాను సారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. | 14 | And this is the confidence that we have in him, that, if we ask any thing according to his will, he heareth us: |
| మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగిన యెడల మన మాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము. | 15 | And if we know that he hear us, whatsoever we ask, we know that we have the petitions that we desired of him. |
| తన సహోదరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచిన యెడల అతడు వేడుకొనును ఆతని బట్టి దేవుడు మరణకరముకాని పాపము చేసినవారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు. అట్టిదాని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుట లేదు. | 16 | If any man see his brother sin a sin which is not unto death, he shall ask, and he shall give him **life** for them that sin not unto death. There is a sin unto death: I do not say that he shall pray for it. **Matt 12:31, Mark 3:28, Luke 12:10** |
| సకల దుర్నీతియు పాపము, అయితే మరణకరము కాని పాపము కలదు. | 17 | All unrighteousness is sin: and there is a sin not unto death. |
| దేవుని మూలముగా పుట్టియున్న వాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవుని మూలముగా పుట్టిన వాడు తన్ను భద్రము చేసికొనును గనుక దుష్టుడు వాని ముట్టడు. | 18 | We know that whosoever is born of God sinneth not; but he that is begotten of God keepeth himself, and that **wicked one** toucheth him not. **Matt 5:37, Matt 6:13, Matt 13:19, Matt 13:38, John 17:15, 2nd Thess 3:3, 1st John 2:13, 1st John 3:12** |

| | | |
|---|---|---|
| మనము దేవుని సంబంధులమనియు, లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము. | **19** | And we know that we are of God, and the **whole** world lieth in wickedness. **Matt 7:13** |
| మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేక మనుగ్రహించియున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్నవారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు. | **20** | And we know that the Son of God is come, and hath given us an understanding, that we may know him that is **true**, and we are in him that is true, even in his Son Jesus Christ. This is the true God, and eternal life. **John 14:6, Rev 3:7** |
| చిన్న పిల్లలారా విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి. | **21** | Little children, keep yourselves from idols. Amen. |